# శేష ప్రశ్న

వినయ్

ఆకలికడుపులా మండిపోతున్నాడు సూర్యుడు.

దొరల జులుంలా విసరి కొడుతున్న గాలికి బ్రతుకుల్లాగే ఎగిరి పోతున్నాయి పోలయ్య, పంతులు వేసుకున్న గావంచాలు. వాటిని ఆపటానికి విశ్వప్రయత్నం చేస్తూ నడుస్తున్నారు. పక్కనే దాదాపు ఎండిపోయిన చెరువు పల్లె ప్రజల మెదళ్ళలాగే వుంది. సిద్ధాంతాల్లాగా వున్నాయి, అక్కడొకటీ, ఇక్కడొకటీ మబ్బులు. అవి ఎప్పటికైనా వర్షమంటూ కురిసినా, ఆ చెరువు నిండటం కష్టమే. అది నిండితేగానీ రెండు పూటలా తిండి దొరకదు, వాళ్ళ బ్రతుకులు ఓదారిన పడవు.

అప్పట్నించీ ఏదో మాట్లాడుకుంటూ వస్తున్నారు, పోలయ్యా, పంతులూనూ.

"నువ్వేన్నన్న చెప్పు పంతులూ, బొత్తిగా

దొర రుదయం[1] లేనోడంటె నేన్నమ్మ."

"నువు నమ్మవు పోలయ్యా, గందుకే దొరలు గిట్ల రాజ్యాలేలు తాండ్లు. కటికోడు ముద్దుగ మేత బెడుతాంటి నువ్వు, నేను బొయి చెప్తె మేక నమ్ముతాది మనల. దానికదంత బత్తామీజు[2] గనే కనబడ్తది. యాళ్ళ పొద్దు గాల బిడ్డ నెత్తుకున్నట్టు ఎత్తుకోని దుకాండ్లకు తీస్క పోతాంటె గుడ దానికి జరంతన్న అనుమానం రాదు. వాడు కత్తి నూరెటప్పుడు గని తెలిసొస్తది, మేతబెట్టి, కడుపు నింపి, నా ఆసొంటోళ్ళందర్ని[3] గీ కత్తితోనే నరికి వాని కడుపు నింపుకుంటాండని."

"యే, నువ్వు మరీ కైత్కాలు[4] జెప్పకు. మరి దొరగుడ గసొంటోడే ఐతే, మా అయ్య దీసుకున్న అప్పు, గిప్పటి దాక నన్నెందుకో అడుగకనే పాయె. గిది జెప్పు మళ్ళ." పెద్ద ప్రాబ్లమ్ ముందు పెట్టినట్టు దొరమీద చెదరని నమ్మకంతో అన్నాడు పోలయ్య.

"అప్పెందు కడుగుతడు నెల నెల నువ్వు వడ్డీ గడుతలేవు?"

"వడ్డీ వడ్డేనాయె. ఎన్నడన్న అసలు సంగతెత్తినాడు. మల్ల ఈ నెలింక నా తన్న[5] పైసల్లేక వడ్డీ గుడ కట్టకనే పోతి. ఐనా, నేను ఊరికి బోతాంటె ఎరుకుండి గుడ వారీ[6] మల్ల వూరికి బోతాంటివి. వడ్డీ గట్టి పోవార పోలిగా అనన్న అన్నడా? మనం బోయెటప్పుడు దొరింటికి నేను బోలే, నువ్వు గుడుంటివి గద ఆడ."

"ఓ పిచ్చి పోలయ్యా వడ్డడు గని షరా బోడల్ల మంచోడని, దయున్నోడని, నీ ఆసొంటోళ్ళందరు అనుకుంటాంటెనే వాల్లు యిట్ల బంగ్లాల పక్క బంగ్లాలు గట్టి, పాపం పుణ్యం అన్న రంది లేకుంట ఉంటాండ్లు. నీ అయ్య జేసిన బాకీ అసలు నువ్వెందుకు చెల్లు గట్టాలె. అచ్చా, కడుతవే అనుకో, వెయ్యి రూపాయలకు నెలకు ముప్పై రూపాయల లెక్కన ఇప్పటికి ఇర్వై ఏండ్లనుంచి ఐదారు వేల రూపాయలిచ్చినవు నువు దొరకు. రేపు నువు గుడ తీర్చుకుంటనే సత్తె, నీ కొడుకు దొర కొడుక్కు వడ్డీ గడ్తడు. మరి అప్పుడే మీ అయ్యనో, ఇప్పుడు నిన్నో అసలడుగుతె, వాల్ల తరతరాలు ఎట్ల బతుకాలె?"

"గట్లనుకుంటె యిగ దునియంత[7] ఎట్ల నడుస్తది పంతులు?" అది సృష్టి ధర్మమన్నట్టుగా అన్నాడు పోలయ్య.

"అంటె, దునియ నడువాల్నంటే ఒగన్నొగడు దోసుకోవాలన్నట్టా?"

"ఔగద మల్ల, పెద్ద శాప[8] చిన్న శాపను దింటది. చిన్న శాప పురుగులను దింటది. లేకుంటె అవెట్ల బతుకాలె."

అవును మరి పోలయ్య చెప్పిందీ నిజమే కదా. పంట బాగా పెరగాలంటే చుట్టుపట్ల చిన్న వాటిని ఏరి పారేయక తప్పదు. ఆ పని మనం చేయకున్నా, మర్రి తాను పెరుగుతుందే కానీ పక్కన మరో చిన్న మొక్కను కూడా పెరగనీయదు. నిజమే. ఐతే, మనిషికీ మానుకూ తేడా లేదా.

"నీ ఆసొంటి ఎడ్డిబాగులోనికి[9] నేను సమజు జెయ్యలేను[10]. అందుకే, దేశమెట్ల బాగుపడుతదంటె ఎవడైన ఏంజవాబు జెప్తడు? మంది[11] గొర్రెలోలె ఐతాంటె" లోలోపలే అనుకున్నాడు. పంతులు ఆ మాట పైకి అనలేదు. ఎందుకంటే, అంటే పోలయ్య మళ్ళీ యింకొకటంటాడు. అవన్నిటికీ సమాధానం చెప్పే శక్తి పంతులుకు లేదు. అతనికి తెలిసిందొక్కటే దొరలు దోచుకుంటారన్నది. కానీ, అది అన్యాయం కాదని అనే వాళ్ళకు ఏం చెప్పాలో అతనికి తెలియదు.

తరాలనుండీ కౌలుకు తీసుకుంటున్న తనది కాని పొలంలో దొరల్లాగా ఏపుగా పెరిగిన

---

1. రుదయం-హృదయం, 2. బత్తామీజు-అసమంజసం. 3. ఆసొంటోళ్లు-లాంటివాళ్ళు. 4. కైత్కాలు-కవిత్వాలు.

5. తన్న-దగ్గర, 6. వారీ-ఒరే, 7. దునియ-ప్రపంచం, 8. శాప-చేప, 9. ఎడ్డిబాగులోడు-వెర్రి బాగులవాడు, 10. సమజు జెయ్యలేను-అర్థం చేయలేను, 11. మంది-జనం.




పంటను చూసుకుని దొరబిడ్డలా మురిసిపోతూ వున్నాడు పోలయ్య. ఇద్దరూ అలా మాట్లాడు కుంటూనే ఊళ్ళోకి అడుగుపెట్టారు.

అక్కడా ఇక్కడా ఏదో ఒకటి యేరుకుని తింటున్న పశువులు విప్లవ కవుల్లాగా వుండుండి ఓ అరుపు అరుస్తున్నాయి. పల్లెవాళ్ళకు అది మామూలే. వాళ్ళకో గోలకిందే లెక్కకాదు.

ఇద్దరూ స్కూలుకు దగ్గరపడ్డారు.

"ఐతారం[1] గద. పోరగాండ్లు[2] కనబడుత లేదు బడికాడ" చుట్టూ కలయచూస్తూ అన్నాడు పోలయ్య.

ఆ బడినిచూస్తే చాలు, దేశమంతా చూడ నక్కరలేదు.

"బడున్ననాడు యెన్నడో అంతవొచ్చి పొడుగుజేసినట్టు."

"అదిగూడ రైటేలే, మరి పంతులూ, నువు గిన్ని మాట్లాడుతవుగదా. బడిపంతులై తేంది" అంతా పంతులు చేతిలోనే వున్నట్టు అన్నాడు పోలయ్య.

"నాకిప్పుడు ఎత్తలేదు గనుకనా? ఎల్లన్నాడు సూద్దాం లెయ్యి" దూరంగా వస్తున్న మనిషిని చూస్తూ అన్నాడు పంతులు.

ఇక వాళ్ళు ఊళ్ళోకి వచ్చినట్టే. మొదటి ఇంటితో మొదలయింది పలకరింపు—"ఇప్పు దేనా పంతులూ. పోలిగా యిప్పుదేనార రాకడ" అంటూ. అది పల్లెల్లో పొరుగూరికి వెళ్లొచ్చే ఎవడికయినా తప్పదు. ఐతే, పోల య్యను పలకరించటంలో ఏదోజాలి కనిపిస్తుందీ సారి. ఆ యిద్దరూ అది గమనించలేదు.

దూరంగా వస్తున్న మనిషి దగ్గరయ్యాడు. దేవాలయం అర్చకుడు. దొర యింటికి వెళ్ళి వస్తున్నాడని వాలకమే చెబుతుంది. ఆముఖంలో రక్తమే లేనట్టుంది. దొర ఎంత పులిలాటోడైనా మనిషి రక్తం తాగుతాడంటే నిజంకాదు. దొర గారు విస్కీతప్ప మరొకటి తాగరు.

"ఏంది సాములూ, దొరింటి కాణ్నించేనా" పలుకరించాడు పంతులు.

"ఆఁ దొరవారి యింటిదగ్గిర్నుండేనాయనా.

---

1. ఐతారం-ఆదివారం, 2. పోరగాండ్లు-పిల్లలు

పొద్దున్నేలేచి ఆ రాములవారి బొమ్మచూశాను గనుక బతికి బయటపడ్డాను'' అక్కడెవరూ లేరని గమనించినాకే అన్నాడు అర్చకుడు.

"అదేంది సాములూ. దొర నిన్నేమన్నడు. అసలేమయింది" ఆశ్చర్యపోయినట్టుగా అడిగే శాడు పంతులు.

పోలయ్యకూడా ఆగిపోయాడు.

"ఏముంది నాయనా. ఉత్సవాలకోసం సేక రించిన సొమ్ములో మరికొంత యిప్పిస్తే రాములవారి పేరుమీదుగా సంతర్పణ చేద్దా మన్నాను. వద్దన్నారు. నోరు ఊరుకోదుకదా. నచ్చజెప్పబోయాను. నాలికజారి, దేవుడిసొమ్మే కదా—అన్నాను. అంతే, మరో మాటంటే దేవుణ్నే చూపిస్తానన్నారు. మనకెందుకొచ్చింది చెప్పు. యథారాజా తథాప్రజా అన్నారు. ఆయన పలికింది మంత్రమూ, చేసింది అర్చనా అయినప్పుడు ఆ దేవుడయితే కాదనడు కదా, నేను అని నా పెళ్ళాం బిడ్డలను ఏ దేవుడికప్ప గించను చెప్పు. వెయ్యి క్షమార్పణలు కోరి, లెంపలేసుకుని,ఆశీర్వచన మంత్రాలుచెప్పి, దీర్ఘ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్థిల్లమని దీవించి, ఇలా వస్తున్నాను.''

దీనికి పోలయ్య ఏమీ జవాబుచెప్పలేదు. మౌనంగా ఆలోచిస్తూ వుండిపోయాడు. దేవుడి సొమ్ము దేవుడికీ యొద్దన్న దొరమాటను పిచ్చి పోలయ్య ఏమని సమర్థిస్తాడు... ?

అర్చకుడు రెండుమూడు మాటలుమాట్లాడి వెళ్ళిపోయాడు. పంతులుకూడా తనదారిన వెళ్ళటంతో పోలయ్య ఇంటిదారి పట్టాడు, ఎదురయిన వాళ్ళనల్లా ముక్తసరిగా పలకరిస్తూ. ఇంటి దాపులకు సమీపిస్తూనే ఆ నిశ్శబ్దానికి ఆశ్చర్యపోయాడు.

"సుబ్బీ, ఒలే సుబ్బీ'' అంటూ ఉత్సా హంగా కేకవేస్తూ లోనికి నడిచాడు.

సుబ్బులు బయటకొచ్చింది.

"వచ్చినావా మావా'' అంది నిట్టూరుస్తూ.

తననుచూసి ఎగిరి గంతేయవలసిన సుబ్బులు ఎందుకలా నీరసంగా వుందో అర్థంకాలేదు పోలయ్యకు.

"ఏందే గట్లున్నావు. ఒంట్లె[1] బాగలేదా'' ఆప్యాయంగా అన్నాడు దగ్గిరకెళుతూ.

"ఒంటికేమయింది. మంచిగనే వున్నది. మన నొసటిరాతే మంచిగలేంది.''

"సరే తియ్యే. మనరాతల కేమొచ్చె గనీ. పట్నంలకెళ్ళి నీకు రైక[1] గుడ్డ తెచ్చినాచూడు'' అన్నాడు మంచం వాల్చుకుని కూచుంటూ.

"సూస్త తియ్యి. ముందుగాల అన్నం తిందువుగనీ, రా. బాయికాడ కాల్లుగడుక్కొని'' అంటూ లోపలకి పోయింది.

కాళ్ళు కడుక్కుని పీటవాల్చుకుని, భోజనం ముందు కూచున్నాడు. అప్పుడు గుర్తొచ్చింది, ఆ నిస్సత్తువకు కారణం.

"రాముడు, భీముడెక్కె. చెరువుకాడ నాకు కనపడకనే పాయె. కష్టాలగడ్డ[2] దిక్కుగిన బోయినయా ఏంది'' అన్నాడు.

ఆ మాటకు ఉలిక్కిపడింది సుబ్బులు. వెంటనే సర్దుకొని—"నువు ముందుగాల అన్న మైతే తిన్నాదు. వాటి సంగతి అటుంక చెప్త గని'' అంది.

'తరువాత చెబుతాను' అనిగనక సుబ్బులు అనకపోతే అన్నం తినేవాడే. కానీ, ఆమాటే అతన్ని ఆలోచింపచేసింది. నోటిదాకా వెళ్ళిన చేయిన వెనక్కి తీసుకుని,

"ఏమైందే వాటికి. నేను బోయేటప్పుడు మంచిగనే వుండెగాదే'' ఆందోళనతోఅన్నాడు.

"ఏంగాలేగని, నువ్వన్నం దిను'' అంది సుబ్బులు నొచ్చుకుంటూ.

పోలయ్య అన్నం తినలేదు. అతను తిన లేడు. రాముడు, భీముడు అతని జీవనాధార మయిన ఎద్దులు. అవి లేకపోతే అతనికి గడ వదు. అందుకే, పోలయ్యకు సుబ్బులుమీద కాస్త కోపం వచ్చింది.

"సే యవ్వ, చెప్పే అంటే. .'' విసుగ్గా అన్నాడు.

చెప్పలేక, చెప్పలేక చెప్పింది సుబ్బులు—

ఆరోజు ఉదయమే దొరపాలేర్లు ఇద్దరొచ్చి

---

1. ఒంట్లె-ఒంట్లో

పోలయ్య ఇవ్వవలసిన వడ్డీ యివ్వనందుకు, సుబ్బులు ఎంత వారించినా వినకుండా వాటిని తీసుకెళ్ళారు.

దొర ఎద్దుల్లో ఒకటి చచ్చిపోవటంతో, విరుగుట పెరుగుట కొరకే అన్నట్టు పోలయ్య ఎద్దులు రెండు దొర మందలో కలిశాయి.

సుబ్బులు చెప్పింది వినగానే పోలయ్య అలాగే వుండిపోయాడు చాలా సేపటిదాకా. చివరకన్నాడు,

"నిజంగనానె. దొరజెప్పిండని, రాముణ్ని బీముణ్ని తోలుకపోయిండ్లా, అప్పుకింద" నమ్మలేనట్టుగా.

"నేను ఎంత బతిలాడినా యినలే మాఁవా. మనకున్నయి గవ్వేనని, నువ్వు వచ్చేదాకనన్న ఆగమని, నెత్తిల నోరుబెట్టుకుని మొత్తుకున్న."

"ఐతే, దొర నా ఎడ్లను తోలిపిచ్చుకున్నాడులే?' వింతయిన విషయాన్నిలాగ అన్నాడు

"సుబ్బీ, ఈ అప్పు ఎవలే జేసింది?" అదో లాగ అన్నాడు పోలయ్య.

ఆ దించిన చెయ్యి, చేతిలోని అన్నమూ అలాగే వున్నాయి.

సుబ్బులుకెందుకో కాస్తభయమనిపించింది. మెల్లగా జవాబుచెప్పింది.

"మీ అయ్య అని నువ్వే అంటివిగద."

"ఆ, నా పెండ్లిగాక తలికె[1], మా అయ్య దీసుకున్నడే. బతకిన్నాళ్ళు వడ్డీగడుతనే వున్నడు, తిండికి జచ్చినా. నాకు ఆస్తేమీ యిచ్చిపోలే, అయ్య అప్పు నేను తీర్చేదానికి. ఐనా కట్టుకుంటనే వొచ్చిన. ఇయ్యాల ఒక్క నెల వడ్డీగట్టుడు అలిసెమైతే, నా ఎడ్లుతోల్కపోతడులే దొర" తనలో తనే అనుకున్నట్టు ఒక్కోమాట అని, చేతిలోని అన్నం కంచం

1. రైకె - జాకెట్, 2. కష్టాలగడ్డ - వల్లకాడు.

1. పెండ్లిగాక తలికె - పెళ్ళికాక ముందు.



లోకి విసిరికొట్టి, లేచి నిలబడి, దాన్నొక్క-తోపు తోశాడు.

"నీయవ్వ. దొరంటే దొరోని లెక్కుం డాలెగానీ, కొంచెపు బుద్ధులున్నోడు దొరెట్ల ఐతడే" విసురుగావుంది ఒక్కో-మాటా.

ఒక్క- ఉదుటున పోయి, మూలనున్న గొడ్డలి చేతిలోకి తీసుకున్నాడు. అది భుజాన పెట్టుకుని—

"ఇయ్యాల బాకీ అన్నపోవాలె, దొరన్న పోవాలె" ఆవేశంగా అంటూ, అడ్డువచ్చిన సుబ్బులును, పక్క-కుతోసి బయటకు పరుగు తీశాడు.

* * *

"నిజంగ దొరా, ఏనుగు మేంటెనింగ్ నీకన్న ఎవ్వరికీ తెలవదు" దొర కాళ్ళొత్తుకుంటూ అన్నాడు రాజయ్య.

ఒకసారి చిద్విలాసంగా నవ్వారు దొరగారు మీసాలు మెలేసుకుంటూ.

"కరెక్ట్ అన్నావురా రాజిగా. ఈ యేనుగే కాదు, ఏ యేనుగయినా అంతేరా. మనకు గొప్పకోసం ఏనుగున్న పేరు కావాలె. మరి కూసోబెట్టి పెడితే ఏనుగుకు మదమెక్కు-తది. కాదు, దానికి తిండి పెట్టకనే, పనిజేయిస్తే తిరుగబడుతది. అందుకనే పొద్దంతా పని జేయించి, పెట్టేంత తిండిబెట్టాలె. దాని తాత యినా సరే,యిగ మాటాడదు."

దొరగారి పాలసీ నచ్చింది రాజయ్యకు. కానీ ఒకచిన్న అనుమానం వచ్చింది. అది ఏనుగు గురించి కాదు. కానీ మొత్తానికి అలాటిదే.

"ఐతే దొరా, ఎట్లనో, ఎందుకో ఏనుగు మన దగ్గిరున్నది. మనం తిండి పెడుతానం గనుక పనిజేసోందో, పనిజేస్తదని తిండిపెడుతానమో పోనియ్యిగనీ, నాకో చిన్నదౌటు[1]. ఏందంటే మరి ఎక్క-డ్నో అడవిల కష్టపడి తేనెటీగలు, తుట్టిబెడితె మనం దీసుకుంటంగద. అవి మరి ఊకోవుగద. కుడతయి, సచ్చేటట్టు."

"కుడతయి. కుట్టయిమరి, తెలివిలేకపోతె. అందుకే గాదుర తేనె పిండుకునేటప్పుడు ముసుగప్పుకునేది."

అది రాజయ్యకు తట్టనేలేదు. తట్టివుంటే రాజయ్యా దొర అయ్యేవాడు. అందరు దొరలయితే, మరి బాంచెననెటోళ్ళెవరు?[2] అందుకే మరి కాలేదు. కాడు.

ఇంతలో దొర కొడుకు సంతోషంతో గెంతుతూ వచ్చాడు—

"నాయనా, కోడిపిల్లలు పొదిగిందే"అంటూ.

"అన్నిగుడ్లు పొదిగినాదిరా'' అన్నాడు. దొర ఉత్సాహంగా.

"అన్ని పొదిగింది గాని, నాయనా, అసలు గుడ్డు ఉన్నదున్నట్టే వుండి పిల్లెట్లయితదే?"

"ఉన్నదున్నట్టుగాక గుడ్డుకు యీకల్లొస్తే మనం బీకిపెట్టం. ఇరవై ఒక్క-రోజులు అట్లనే వుంటది. మచ్చుగుడ మీదికి కండ్లబడది. లోపట్నే పెరుగుతాంటది. ఒక్క-సారి పిల్ల ఇవతలికొస్తది.'

"ఐతే నాయనా...." ఏదో అనబోతోన్న కొడుకును,

"నువు లోపలికి పోబిడ్డా" అన్నాడు ఏదో కలకలం వినిపించి.

"ఏందిరా ఆ లొల్లి[1]" అన్నాడు, పక్క-న కూచున్న రాజయ్యతో.

ఇంతలో పాలేరు పరిగెత్తుకుంటూ వచ్చి, దొరముందు చేతులు కట్టుకుని తలవంచి,

"బాంచెను దొర, గులాపోన్ని[2] దొర. చెపితే తిట్టకుదొర" అన్నాడు వణకుతూ.

"ఎహె కుక్క-లకొడకా. ముందుగాల చెప్పేడువు" విసుక్కు-న్నాడు దొర.

"పోలిగాడు నిన్ను సంపెడానికి గొడ్డలిబట్టు కొనొస్తాండు దొరా'' పాలేరుమాట పూర్తికాక ముందే పోలయ్య దొరముందుకొచ్చి, భుజాన గొడ్డలి పెట్టుకుని నిలుచున్నాడు,

"దొరా" అని అరుస్తూ.

రాజులందరినీ వధించటానికి బయలుదేరిన పరశురాముడిలా వున్నాడు పోలయ్య వీరా

1. దౌటు-సందేహం, 2. బాంచెను-బానిసను.

1. లొల్లి-అల్లరి, 2. గులాపోన్ని-బానిసను.




వేశంతో. అతను దొరకు పోలిగాడిలా కనిపించటంలేదు, పులిలా కన్పిస్తున్నాడు. తను పోలిగాడికి దొరకావచ్చు గాని గొడ్డలికి గాదని దొరకు తెలుసు. వెన్నులోంచి వణుకుపుట్టుకొచ్చింది. లేచి నిలుచున్నాడు. కానీ దొరగారి బుర్రలో వెయ్యి వోల్టుల విద్యుల్లత మెరిసింది, హఠాత్తుగా. సర్దుకుని నిలబడ్డాడు.

"ఏందిరా పోలిగా, గొడ్డలేంది. వీరబద్రుని వేశమేస్తానవా ఏంది?" ప్రశాంతంగా అన్నాడు.

"యీరబద్రుడుగాదు. యముడు దొరా" ఆవేశంతో ఊగిపోతూ అన్నాడు పోలయ్య.

"నీకేమన్న పిచ్చిలేసినాదిర. ఇట్లరా కూకో అట్ల. ఎంటో మెల్లగ జెప్పు."

పోలయ్య కూచోలేదు గొడ్డలి దింపలేదు.

"ఇయ్యాటితోని నా అప్పన్న తీరాలి. నీ సూకలన్న తీరాలి. నీయవ్వ."

పోలయ్య మాటలు వింటూంటే దొరకు గుండె దడదడమంటూనే వుంది, కానీ అతి కష్టంమీద సర్దుకున్నాడు.

"ఎడ్ల సంగతార నువ్వనేది. రాజిగాణ్ణి గందుకే తిడ్తాన. ఇంతల నువ్వొచ్చినవ్."

దొర మాటలు పోలయ్యకు అర్థం కావటం లేదు అందుకే కాస్త తగ్గాడు.

"ఆ గాడ్డి కొడుకును, నీ పెళ్ళానికి జెప్పి, అడిగి ఎడ్లు దీస్కరారా, బాకీ యిస్తే వడ్డీదేరా అని జెప్తెవాడు నీ ఎడ్లు దీసుకొచ్చిండు."

"ఏంది దొరా" అంటూ గొడ్డలి దింపాడు పోలయ్య.

"నువ్వూరికి బొయిన సంగతి నాకు తెలువదుర. నువ్వులేని యాళ్ళచూసి నీ అప్పు ఎట్ల అడుగుత ననుకున్నవురా?"

"మరి ఎడ్లు...." నసిగాడు పోలయ్య.

"నీ యవ్వ చెప్పలేనురా. సవారికచ్చరం[1] ఓఎద్దు జచ్చె. నీయి మంచి గుంటయని, చెప్పి పట్కరమ్మన్న. వాడుగట్ల జేసిండని ఇప్పుడే ఎరుకై తిడ్తనే వున్న లంజ కొడుకును. ఇచ్చి రమ్మని తోలుతాన[2]. నువ్వొచ్చినవ్."

"గట్లనా దొర?" ఆశ్చర్యంగా అన్నాడు పోలయ్యా.

"అరే సువ్వర్[3] చెప్పవేందిరా" రాజయ్య దిక్కు తిరిగి అన్నాడు దొర.

---

1. సవారి కచ్చరం-సవారీ బండి, 2. తోలు తాన-పంపుతున్నాను, 3. సువర్-పంది.

దొరను రక్షించటమే తన ధ్యేయంగా భావించినట్టు—

"అవునురా పోలిగా" అంటూ దొరచెప్పిన కథనే—మళ్ళీ చెబుతున్నంతలో, దొర లోపలి కెళ్ళి, ఓ కాగితం చేతిలో పట్టుకుని వచ్చాడు.

"కూసోరా, వారీ" ఆప్యాయత కనబరుస్తూ అన్నాడు పోలయ్యతో.

పోలయ్య కూర్చోలేదు. దొరేదిగి, పోలయ్య దగ్గర కెళ్ళాడు.

"ఇగోరా మీ అయ్య రాసిచ్చిన కాయిదం. అసలు మీ అయ్యజేసింది నువ్వెందుకు తీర్చాల్రా. ఏదో, షరాఫత్[1] ఉన్నోనివి గనుక. అసలు యియ్యకున్నా, వడ్డీ గడుతనే వుంటివి. అసొంటిది ఒక్కనెల వడ్డీ గట్ట కుంటే ఏమో ఐందని, ఎల్లలేదని నీ ఎడ్లు తీసుకొస్తాడుర దొర. ఎట్ల అనుకున్నావురా."

పోలయ్యను దొర మంచితనం ఉక్కిరి బిక్కిరి చేస్తూంది. దొరను గురించి పంతులు చెప్పిందంతా నిజమనుకుని తాను చేయబోయిన తప్పుకు అతని హృదయం పశ్చాత్తాప పడ నారంభించింది.

దొర ఆగలేదు.

"ఇగోరా," అంటూ నోటు కాగితం ముక్కలు ముక్కలుగా చించేశాడు. పోలయ్య తదితరులు నోళ్ళు వెళ్ళబెట్టుకుని చూస్తూ నిలుచుండి పోయారు.

"నీయవ్వ యిగనీకు అప్పుపీడ బోయిందిరా, సక్కగ నీ ఎడ్లు తోల్కపో—" ఏదో పెద్దబరువు తీరినట్టు, ఖరోసాగా అన్నాడు దొర.

పోలయ్య ఇహ ఆగలేకపోయాడు, దొర కాళ్ళమీద పడి బోరుమన్నాడు.

"దొరా నీ గులాపోన్ని తప్పు కాయి దొరా. ఏందో అనుకోని, దేవునాసొంటి నిన్ను సంపుదామ నొచ్చినా, నన్ను సంపు దొరా, సంపు" అన్నాడు ఆవేశంగా.

"ఓర్నీ ఏందిరా ఇది లే—" అంటూ పోలయ్యను దొర స్వయంగా లేవనెత్తాడు. "నీ కష్టం నా కష్టంగాదుర, నువు అప్పుతోని ఇదైతాంటే నేను మంచి గెట్లుంటరా బిడ్డా" అనురాగం కురిపించాడు దొర.

"దొరా, మా అయ్యచేసిన అప్పు కొడుకును నేను దీర్చకుంటె ఎంత నామర్ద, నీయవ్వ కూడులేక జచ్చినా సరే. అప్పుదీరుస దొరా. నువ్వు కాయిదం జింపినవుగన, నేను మల్ల రాసిస్త దొరా" ఏడుస్తూ అన్నాడు పోలయ్య.

పంతులుంటే అనేవాడు—"నీ అసొంటి ఎడ్డిబాగులోల్లకు దొరబుద్ధి ఎన్నడర్థమైతదో" అనిపించి పంతులుమీద పీకలదాకా కోప మొచ్చింది, ఎద్దులు తీసుకుని ఇంటి ముఖం పట్టిన పోలయ్యకు.

అప్పటిదాకా వెలిగిపోయిన సూర్యుడు పడమరన జారిపోయాడు. అది చూసి, "మళ్ళీ ఎప్పటికో వెలుగు" అనుకుంటుందా పల్లె అన్నట్టుంది చిక్కగా అలముకున్న చీకట్లతో, బిక్కుబిక్కుమంటూ.

1. షరాఫత్ - మంచితనం. □


WHEN NATURE FAILS

H New Super eight మరింత ఎత్తు, పొడుగు కాగలరు. 2 నుండి 8 అం. వరకూ పూచీ (For Super Height-ness) మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయో పరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు.

HYTEX is a great name and meant for popular people. I [Phail] (20 T A B S.) Rs. 7·50 advance by M. O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.

M/s. VICTORIA COMMERCIAL CCY.
Beat No 1.
Ambala Cantt-133 001. (N. 11.)
Correspond in English.
(JMM/11/78)